# జూనియర్ కళాశాలలో ఘనంగా కాలేజీ జయంతి వేడుకలు

- సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేశారు
- హిస్టరీ అధ్యాపకులు అంతోటి తిరపతిరావు



**బోనకల్, సెప్టెంబర్ 9,(ప్రజాజ్యోతి):** ప్రజా కవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది, సందర్భంగా ఉపాధ్యాయులు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ పిఓ, కళాశాల చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి, తెలుగు భాష,ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని,తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు."పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది"అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి,అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు.ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.రాజేంద్ర కుమార్,పి.లక్ష్మీకాంతం,యు.రామకృష్ణ,యం.రమేష్ , యస్.రాజేంద్ర, జీ.ప్రియ కుమార్ రెడ్డి,ఏయూఎం కృష్ణ,లైబ్రరీ యన్ ఎ.మోహన్,యుడిసీ మధార్, జస్వంత్ బుజ్జమ్మ, అరుణ, యశోద,విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం ఢిల్లీలో నిర్వహించగా ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి ఓటింగ్ అనంతరం ఈ సమావేశానికి వెళ్లి.. డిజిటల్ భారత్ నిధి డీబీఎన్ కింద ప్రభుత్వ, ప్రైవేట్ రంగం అమలు చేస్తున్న ప్రాజెక్టుల పనితీరుపై సమీక్ష జరగ్గా..సూచనలు చేశారు.కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్,రైల్ టెల్, పిజిసిఐఎల్, ఆర్ జిల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో కీలక అంశాలపై చర్చించారు.

## కాళోజి కి ఘన నివాళులు



**కారేపల్లి, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** కాళోజి జయంతిని పురస్కరించుకొని మంగళవారం సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో ఏ.రమేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని ఈరోజు జరుపుకుంటున్నాం ఆయనను ఏనాటికి మనము మరవలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మావో సిద్ధాంతాలకొరకు పోరాడుదాం

- CPI(ML) న్యూ డెమోక్రసీ,కామేపల్లి. కారేపల్లి సంయుక్త మండల సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్.



**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:** విప్లవ సిద్ధాంతకర్త కామ్రేడ్ మావో వర్ధంతి సందర్భంగా మంగళవారం మావో కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ డివిజనల్ కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ చైనా లాంటి ఫ్యూడల్ రాజ్యంలో రష్యా సార్వత్రిక విప్లవ తిరుగుబాటు నష్టంగా మారిన విషయం గమనించిన మావో చైనా సమాజాన్ని నిర్దిష్టంగా విశ్లేషించి నిర్దిష్ట విధానాల ఆధారంగా విప్లవం కోసం పలు సిద్ధాంత రచనలు చేసినవాడు. ఇందులో ముఖ్యమైనవి చైనా అర్ధ వలస,అర్ధ భూస్వామ్య,నూతన ప్రజాస్వామ్య విప్లవం. దీర్ఘకాలిక ప్రజా యుద్ధం,కామ్రేడ్ మావో ఇతర రచనలు తత్వశాస్త్రం వ్యాసాలు, చైనా విప్లవం, గెరిల్లా యుద్ధం, రైతాంగ పోరాటం, సో ఇట్ యూనియన్ తో పెట్టుబడిదారీ విధానం పై విమర్శ గ్రేట్ డెబిట్ సిద్ధాంత వ్యాసాలు. సోషలిస్ట్ నిర్మాణ సమస్యలు అనేక రచనలు చేశాడు. కామ్రేడ్ మావో నాయకత్వంలో నూతన ప్రజాస్వామ్య విప్లవ సిద్ధాంతాలతో చైనా నూతన ప్రజాస్వామిక విప్లవం 1949 అక్టోబర్ లో విజయవంతం అయింది. చైనా 1947 కు ముందు భారత దేశానికి కంటే చాలా ఎనుకబడి ఉన్నది. 1949 అక్టోబర్ చైనా విప్లవ విజయం తరువాత తమ కాళ్ళపై తాము నిలబడే విధంగా చైనాను స్వాతంత్ర్యమైన దోపిడి లేనట్టి నిరుద్యోగ లేనట్టి సోషలిస్ట్ రాజ్య నిర్మాణానికి చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా కామ్రేడ్ మావో మార్గదర్శకత్వం వహించినాడు. ఆ నాయకుడికి విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## స్కూలు బ్యాగుల వితరణ

**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఒడ్డు గూడెం ప్రభుత్వ PS పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుడు మంగీలాల్ తన కళాశాల స్నేహితులు మను, తృప్తేష్ షా,రామన్, జయసుధ, సంజయ్ పంచాల్ ల ఆర్థిక సహకారము తో పిల్లలకు నాణ్య మైన స్కెబాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ మంగీలాల్ (టీచర్). యూటీఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు ఏదైతే ఫలాలు అందించారో అది పిల్లలకు అందరికీ అందే విధంగా పిల్లలు రేపటి భావితరాలకు ఆదర్శంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి MEO దుగ్గిరాల జయరాజు, కాంప్లెక్స్ HM తేజావత్ శారద, మాట్లాడుతు విద్యార్థులకు తనవంతుగా స్నేహాతుల సహకారం తో నాన్యమైన బ్యాగులు పంపిణి చేయడం చాలా మంచి కార్యక్రమం అని దాతలకు అభినందనలు తెలిపారు. పిల్లలు బాగుగా చదివి భవిషత్తు కు బాటలు వేసుకోవాలని కోరారు. ఉత్తమ MEO గా అవార్డు పొందిన జయరాజు ని ఘనంగా సన్మానించారు.



## పల్లె దవాఖానాను ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్వో



**బోనకల్, సెప్టెంబర్09,(ప్రజా జ్యోతి ):** సాధారణ తనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో ఉన్న ఆయుష్మన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ఆకస్మికంగా సందర్శించారు. ఆమె వెంట డిపిఓ దుర్గ ఉన్నారు,వర్షం కారణంగా దెబ్బతిన్న ముష్టి కుంట్ల ఉప కేంద్రంను సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలు తనిఖీ చేశారు.నెల క్రితం వర్షం వల్ల ఉప కేంద్రంలోకి వర్షం నీరు వచ్చి చేరడంతో దాని ద్వారా ఉప కేంద్రంలోనికి వెళ్ళటం కష్టంగా ఉన్నట్లు గుర్తించారు. ఉప కేంద్రంలో ఉన్న ఫర్నిచర్ నీటి లో ఉండిపోయాయి.ఇంకా ఆ నీరు నిల్వ అక్కడక్కడ ఉండటం చూసి పంచాయతీ సెక్రటరీని వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఉప కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలు పరిస్థితిని పరిశీలించి వ్యాధులు వ్యాప్తి కాకుండా మురికిగుంటలో మీరు నిలవ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.పరిస్థితులను ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిని వేముల స్రవంతి, సిహెచ్ఓ దానయ్య,పల్లేదవాఖన మెడికల్ ఆఫీసర్ ప్రియాంక,పంచాయతీ కార్యదర్శి సైదులు,ఏఎన్ఎమ్స్ ఫాతిమా,శివ రాణి,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్ లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ లో శ్రీ కాళోజీ నారాయణరావు గారి 111వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు సహాయపు కమాండెంట్ ఎస్ డి రంగారెడ్డి పాల్గొని శ్రీ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిధి అయిన పటాలపు సహాయపు కమాండెంట్ మాట్లాడుతూ కాళోజీ ఉన్నత విద్యావంతుడని, తెలంగాణ సమాజన్ని, తెలంగాణ ప్రజలను తన కవిత్వం ద్వారా,తన రచనల ద్వారా చైతన్యవంతం చేశారని వివరించారు.అంతేకాకుండా రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటించరాని వివరించారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, కేశవరావు, బూర్గుల రామకృష్ణ రెడ్డి, పి.వి.నర్సింహారావు వంటి వారితో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని వివరించారు. శ్రీ కాళోజీ నారాయణరావు భారత ప్రభుత్వము పద్మవిభూషన్ పురస్కారంతో సత్కరించిందని, అటువంటి కాళోజీ గారి ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ పరిపాలన అధికారి అశోక్ కుమార్ ఆర్ ఐలు, ఆర్.ఎస్.ఐలు పటాలపు ఇతర అధికారులు, సిబ్బంది మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ టీచర్ అగర్త మృతి



**సత్తుపల్లి సెప్టెంబర్09 (ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో బలవంతపు అగర్త (55) గత కొంతకాలం నుంచి పనిచేస్తున్నారు. ఆమెకు గత కొంతకాలం నుండి పక్షవాతం,కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గాంధీ నగర్ రోడ్ నెంబర్ 7 లోమృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ఏఐటీయూసీ నాయకులు, సిపిఎం నాయకులు, నిమ్మటూరి రామకృష్ణ, అంగన్వాడి టీచర్లు, పలువురు ప్రముఖులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

